# నీపిమేడ

చెన్నపట్టణం జార్జిటవును లో బందరు వీధి అనే వీధి ఉంది. ఆవీధిలో ఖాళీసీసాల దుకాణం ఒకటి ఉంది.

ఆ అంగడియజమాని అబ్దుల్ సత్తార్ అనే సాహేబు. అతని క్రింద వేణునాయకర్ అనే గుమాస్తా పనిచేస్తోండేవాడు.

కొందరు వీధి వీధమ్మటా తిరిగి ఖాళీసీసాలు కొనుక్కొచ్చి సత్తారు సాహేబుకు అమ్ముతోండేవారు. వేణునాయకరు వాటిని రకంవారిగా పేర్చి బుడ్లు కావాలంటూ వచ్చిన వాళ్ళకి ఎక్కువ ధరకు అమ్మి సాహేబుగారి వ్యాపారం సాగిస్తోండేవాడు.

నాయకరుకి సాహేబు నలభై రూపాయలు జీతం ఇస్తోండేవాడు. చెన్నపట్టణంలో నలభై రూపాయలతో గడపటం నాయకరుకి కష్టంగా ఉండేది. కాని సీసాలవ్యాపారంలో వచ్చేలాభం కూడా తక్కువ అని అతగాడికి తెలుసు. కనుక అతడు జీతంఎక్కువ చెయ్యవలసిందని యజమానిని అడగలేకపోయాడు.

ఎక్కువ సంపాదించటానికి మరొక చోట నౌకరి చూసుకోడమా, లేకపోతే తనే సొంత వ్యాపారమేదైనా చేయడమా, అని ఆలోచించాడు నాయకరు.

ఒకని చేతిక్రింద పనికన్న స్వంత వ్యాపారమే మంచిదని తోచింది. కాని ఏ వ్యాపారానికైనా పెట్టుబడికి సొమ్ముకావాలి. అదే లోపమైంది నాయకరుకి.

'నా తెలివినే పెట్టుబడిగా పెట్టి వ్యాపారం ప్రారంభిస్తాను.' అనుకున్నాడు వేణునాయకరు. నెలాఖరయేసరికి సాహేబు నలభైరూపాయలూ లెక్కపెట్టి అతగాడి చేతిలో పెట్టబోయాడు. నాయకరు, "ఈ సొమ్ములో ఐదురూపాయలకు

పాలంకి
వెంకటరామచంద్రమూర్తి

బదులు ఖాళీసీసాలను ఇవ్వండి." అన్నాడు.

సాహేబు ఆశ్చర్యపోతూ, 'సీసాలు ఏంచేసుకుంటావు నాయకర్?' అని అడిగాడు.

నాయకరు, 'ఏదైనా అరఖు తయారుచేసి అమ్ముదామని ఉంది. రేపటినుంచి మీ కొట్టుకు రాను.' అన్నాడు.

కంటికి ఇంపుగా ఉన్నసీసాలను నాయకరే ఎన్నుకున్నాడు. ఆ మర్నాటినుంచి అతడు సత్తారు కొట్టుకు రాలేదు.

మరొక నెలగడిచింది. సత్తారు అంగడికి నాయకరు వచ్చి, 'సలాం, సాహేబ్, అందమైన సీసాలు ఒక వంద కావాలి.' అన్నాడు.

సాహేబు, 'ఎన్నికావలసినానరే పట్టుకువెళ్లు. కాని కాస్సేపు కూర్చుని నీ సమాచారం చెప్పు. ఏం అరఖు తయారు చేశావు?' అన్నాడు.

వేణునాయకరు తన సంచీలోంచి ఒక సీసాను తీసి సత్తారుకు చూపించాడు. దానిలో ఉన్న అరఖు గులాబిరంగులో ఉంది. సీసామీద నవ్వుముఖంతో, ఒక స్త్రీ దుడ్డులాంటి తన పిల్లవాణ్ణి ఎత్తుకుని చూపిస్తోన్నట్టుగా బొమ్మ ఒకటి అంటించి ఉంది. 'వెల మూడు రూపాయలు మాత్రమే.' అని ఆ కాగితం మీద అచ్చువేసి ఉంది.

'బలేగా తయారుచేశావే? ఏమిటి ఈమందు?' అని అడిగేడు సత్తారు.

'ఇది కడుపుతోనున్న స్త్రీలకు పనికివచ్చేమందు. ఈ ఔషధం పుచ్చుకొంటే మగపిల్లవాడు పుడతాడు. ఆడపిల్ల కావాలన్న వాళ్ళకి ఇది పని చెయ్యదు.' అన్నాడు వేణునాయకరు.

'మగపిల్లవాడు పుట్టకపోతేనో?' అన్నాడు సాహేబు.

'పుట్టకపోతే సొమ్ము వాపసు చేసేస్తాను. ఆమాట కూడా ఈ బొమ్మకింద అచ్చువేశాను.' అన్నాడు నాయకరు.

నాయకరుమాట సాహేబుకి సబబుగానే తోచింది. కాని 'నెల్ల క్రిందటిదాకా నా కొట్టుమీద సీసాలు అమ్మిపెట్టేవీడికి ఔషధాలు చెయ్యటం ఎలాగ తెలిసింది?' అన్న సందేహం మాత్రం కలుగక పోలేదు.

'నాకు మందులు చెయ్యటం

తెలియని మాట నిజమే. కాని గోసాయి ఒకాయన నాకీ చిట్కా చెప్పేడు.' అన్నాడు నాయకరు.

'అలాగైతే నాకు ఈ సీసాను ఇయ్యి. మూడు రూపాయలకు బదులు ఖాళీసీసాలను తీసుకో. మా బీబీకి ఈసారి మగపిల్లవాడు పుడితే నీకు మరొక పది సీసాలు ఉచితంగా బహుమతీ ఇస్తాను. కనుక మళ్ళీ ఆడపిల్ల పుట్టిందంటేమట్టుకి మూడు రూపాయలూ నగదు రూపంలో వాపసు చెయ్యాలి.' అన్నాడు సత్తారు.

సత్తారుకి అప్పటికి ఐదుగురు ఆడపిల్లలు కలిగేరు. ఈమారైనా మగపిల్లవాడు పుట్టాలని ఆతడు అల్లాను ప్రార్థించాడు. అల్లాకటాక్షం వల్లనో అరఖు ప్రభావం వల్లనో బీబీ ఈ మారు మగపిల్లవాణ్ణే ప్రసవించింది.

సత్తారు సంతోషానికి మేర లేదు. అతగాడు వేణునాయకరు ఇంటికి పరుగెత్తేడు. నాయకరు భార్య, 'ఆయన క్యాంపులో ఉన్నారు. పదిహేను రోజులకు కాని రారు' అంది.

'క్యాంపుకు పోతూంటాడా, తరుచుగాను?' అని అడిగేడు సత్తారు.

'ఔను నెలకు పదిహేను రోజులు క్యాంపులోనే ఉంటారు. ఊరూరూ వెళ్లి ఆమందు సీసాలను అమ్ముతారు. తక్కిన పదిహేను రోజులూ ఎక్కడికీ కదలక విశ్రాంతి తీసుకుంటారు.' అంది ఆమె.

'ఆమందుసీసాలు బాగా అమ్ముడౌతున్నాయా?' అన్నాడు సాహేబు.

'ఆ మీదయవల్ల రాబడి బాగానే ఉంది. కొంతసొమ్ము వెనకేసి, ఎక్కడైనా ఒకఇల్లు కొనుక్కోవాలని ఉంది' అంది ఆమె.

రెండు సంవత్సరాలు గడిచే సరికి వేణునాయకరు కోడంబాకంలో మంచిమేడనే కట్టుకోగలిగేడు. గృహప్రవేశానికి సత్తారు సాహెబును కూడా పిలిచాడు.

ఆ భవనాన్ని చూసి, సాహేబు, 'నేను ఇరవైయేళ్లనుంచీ సీసాల వ్యాపారం చేస్తున్నా జానెడుకొంప కట్టలేకపోయాను! వేణునాయకరు ఎంతమేడ కట్టేడు!' అని ఆశ్చర్యపోయాడు.

వేణునాయకరు తనకు కావలసిన సీసాలన్నిటినీ సత్తారువద్దనే కొంటూ వచ్చాడు. సత్తారే వాటిని బండిమీద వేయించుకొని వేణూ ఇంటివద్ద వప్పజెప్పేవాడు.

ఒకనాడు సీసాలను వప్పజెప్పి, సత్తారు వేణూతో,'ఇవేళ వస్తోంటే నాకొక సందేహం కలిగింది నాయకర్!' అన్నాడు.

'ఏమిటి?' అని అడిగేడు వేణూ.

'నీ అరఖు పుచ్చుకున్న ప్రతి స్త్రీకీ మగబిడ్డలే పుట్టి కొన్నియేళ్లకింక ఆడజనాభా తగ్గిపోతుంది. అప్పుడింక ఎలాగ?' అన్నాడు సాహేబు.

'అప్పుడు ఆడపిల్లలంటే గారవం మమకారం హెచ్చి కడుపుతోన్న ప్రతిస్త్రీకీ ఆడపిల్లయే పుట్టాలన్న కోరిక కలుగుతుంది! అప్పుడు ఆడపిల్ల పుట్టే అరఖు తయారుచేసి అమ్ముతాను? అన్నాడు వేణూ.'

'ఆ గోసాయిచిట్కా కూడా నీకు తెలుసునన్నమాట.' అన్నాడు సత్తారు.

'చిట్కాకేముంది? రంగు మారుస్తే సరి. గులాబీకి బదులు పసుపురంగో ఆకుపచ్చో చేరుస్తే సరి.' అన్నాడు వేణూ నవ్వుతూ.

సత్తారు విస్తుపోయి 'ఐతే ఇది మందు కాదన్నమాట! ఉత్తి రంగు నీరేనా!...ఇలాగ నువ్వు ప్రజలను మోసంచేస్తే నీమీద ఎవరైనా కేసు పెడతారు సుమా!' అన్నాడు.

'ఇందులో మోసమేముంది సత్తార్? పరిశుభ్రంగా కాచి వడపోసిన నీరు! నేను కలుపుతూన్న రంగు కూడా వంటికి ఏవిధమైన హానీ చెయ్యదు!' అన్నాడు వేణూ.

'హాని చెయ్యకపోయినా, వట్టి నీటిని "మందు"అని చెప్పి, మూడేసి రూపాయలు పుచ్చుకోడం న్యాయమా?' అన్నాడు సత్తారు.

'మగపిల్లవాడు పుట్టనివాళ్ళకి సొమ్ము వాపసు చేస్తున్నాను గనుక వాళ్ళకి నష్టం యేమీలేదు. మగపిల్లలు పుట్టినవాళ్లకి నామందు పుట్టిందనసంతోషం కలిగించింది గనుక వాళ్ళకీ నష్టంలేదు...... బ్రహ్మదేవుడికి కూడా నామీద కోపంరావలసినపని లేదు.' అన్నాడు వేణూ.

'అంటే?'

'ఆయన ఇష్టానుసారం ఆడపిల్లలు పుట్టవలసినవాళ్ళకి ఆడపిల్లలూ, మగపిల్లలు పుట్టవలసినవాళ్లకి మగపిల్లలూ పుడుతోనే ఉన్నారు. కనుక మగజనాభా హెచ్చుకావటం, ఆడజనాభా తగ్గిపోవటం జరగదు. ఆడపిల్లలు పుట్టినవాళ్ళకి మాత్రమే సొమ్ము వాపసుచేస్తాను. మిగత సొమ్ము నా జీవనానికి చాలు. నా వ్యాపారంమూలాన, నీవ్యాపారం

# ★ ఇద్దరు మందమతులు ★

గార్డు విజిల్ ఊదాడు. ఆయన ఆజ్ఞను శిరసావహించటానికి తయారుగావున్నట్లు, రైలు యింజను 'కూ' అని కూతవేసి, "బుస్సు" మని నిట్టూరుస్తూ, పెద్దవూపిరి వదిలింది.

రైలు బయలుదేరబోతూందని గ్రహించి, పరుగెత్తుకుంటూవచ్చిన పాతికేళ్ల ముస్లిం యువకుడు, ముందుగా కనిపించిన మూడోతరగతి 'కంపార్ట్‌మెంటు'ను అందుకున్నాడు. చేతనున్న చిన్నపెట్టెను కిటికీగుండా ముందువేసి, తర్వాత లోపలికొచ్చాడు.

ఆ కేరేజీలో ఎక్కడా చోటు ఖాళీలేదు. చాలా జనంవున్నారు. ఆఖరికి వున్నవారుగూడా నిలవటానికి చోటులేక, ఒకరిని ఒకరు తోసుకుంటున్నారు.

రెండు నిమిషాలపాటు ఆ దృశ్యాన్ని చూసి, అంత రద్దీలో తను ప్రయాణం చేయవలసి వచ్చినందుకు తన తలరాతను నిందించుకున్నాడు. ఆ సమయంలో, ఆ కొనలోవున్న కిటికీవద్ద కొంత ఖాళీ చోటు వుండడం అతనికి కనిపించింది. తన చేతిపెట్టె తీసుకొని అక్కడికి వెళ్ళి చూశాడు.

ఒక మనిషికి చాలినంత చోటును ఒకమూట ఆక్రమించుకొని వుంది. నిమిషంపాటు ఆలోచించినతర్వాత ఆ మూటను ఎత్తి క్రిందపెట్టి, ఆ చోటులో కూర్చున్నాడు ముస్లిం యువకుడు.

ఇది గమనించిన ప్రక్కమనిషి—"సాబ్! ఈ చోటులోకూర్చున్న ఒకాయన, నన్ను చూస్తూఉండమని చెప్పి బయటికెళ్లాడు. ఇప్పుడే వచ్చేస్తాడనుకుంటాను." అన్నాడు, ముస్లిం యువకుడితో.

సి. డి. యస్. రామయ్య

"ఒస్తే, రానీ—ఎవరు వస్తున్నారు?—" కాస్త కఠినంగానే అన్నాడు ముస్లిం యువడు.

"అదిగాడు...ఆయన కూర్చున్న చోటులో......"అని ప్రక్కమనిషి అంటుండగానే, ముస్లిం యువకుడు అడ్డుపడ్డాడు!

"నువ్వూరుకోవయ్యా! ఆయన కూర్చున్న చోటని, ఇక్కడేమైనా వ్రాసివుందేమిటి?—ఇంతకీ, ఆయన కూర్చున్న చోటును చూస్తూవుండటానికి, నువ్వేం ఆయన నౌఖరువా?—ఆయనవస్తే నేను మాట్లాడుకుంటాలే"అని మండిపడ్డం గుర్తించిన ప్రక్కమనిషి "సరేలే!— కాస్త తగ్గవయ్యా!—నేను చెప్పవలసింది చెప్పాను. ఆ తర్వాత నీ యిష్టం" అంటూ చేతిలోని పత్రిక మీదకు చూపులు త్రిప్పుకున్నాడు!

ఇంతలో అక్కడికి వచ్చిన ఒక ఆసామి ఆముస్లిం యువకుడ్ని చూసి" "మిష్టర్! కాస్త లేస్తారా!"అన్నాడు నెమ్మదిగా. అప్పటికి రైలు బయలుదేరి వెళ్లుతోంది.

ఆ ముస్లిం యువకుడు ఒక్కసారి ఆయనముఖంలోకి చూసి, నన్నగా నవ్వి, "ఎందుకు లేవాలి?"అన్నాడు.

"ఇది నే కూర్చున్న చోటు—నువ్వెలా కూర్చుంటావ్?"

"ఇది నీ సీటని ఎక్కడా రాసిపెట్టలేదుగాని వెళ్ళవయ్యా!"

"రాసిపెట్టాలేమిటి?—నానంచీ వుంచిపోయానుగా!"

"ఉంచిపోతే?— నీ చోటని గుర్తేమిటి?"

"నా చోటులో కూర్చున్నది గాకుండా, బెదిరిస్తావేమిటి?"

"మళ్లీ నీచోటన్నావంటే, నాకు చెడ్డకోపమొస్తుంది సుమా!—నీ చోటని తెలిసినవాడివి, నీ పేరూ వూరూ మొదలైనవి రాసినచీటీ యిక్కడ అంటించిపోడానికి తెలియకపోయిందీ?—ఓహో!—ఉన్న మనుషులు దద్దమ్మలైతే, ఈ కేరేజీ గూడా నీదే అంటావుగాబోలు!—నీ పప్పులేం వుడకవు నా దగ్గర!" అని హేళనగా అన్నాడు ముస్లింయువకుడు. అతడి మాటలకి ఆ ఆసామికి చెడ్డకోపమొచ్చినా, పోట్లాట అంటే భయం

## నీటి మేడ

కూడా బాగుపడింది గనుక నువ్వు కూడా సంతోషించవలసిందే.' అన్నాడు నాయకుడు.

'బలేవాడివి లేబా! నీటితో మేడకట్టేవు!' అని మెచ్చుకున్నాడు కర్తారు. ★